


తెలుగు దిన పత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

## నిజామాబాద్

శుక్రవారం 26 ఏప్రిల్ 2024 పేజీలు 8


## ముస్లీం రిజర్వేషన్ లను తోలిగించి దళిత గిరిజనులకు పెంచుతాం

### జూన్ లో కోర్టు తీర్పు నేపథ్యంలో రేవంత్ రెడ్డి పిచ్చి పట్టినట్లుగా మాట్లాడుతున్నారు

### ప్రపంచం సెక్యూలర్ గా మారుతుంటే కాంగ్రెస్ మైనార్టీ జపం చేస్తుంది

### నిజామాబాద్ బిజేపి ఎంపి అభ్యర్థి ధర్మపూరి అరవింద్



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 25:**
దేశంలో ఒక మతం ప్రాతిపాధికంగా ఇచ్చే రిజర్వేషన్ లు చెల్లవని సూప్రిం కోర్టు ఎన్నడో చెప్పింది. దేశ హెూం మంత్రి అమిత్ షా చాల బహిరంగ సభల్లో ముస్లీం లకు రిజర్వేషన్ లు తీసివేస్తామని ప్రకటించారు. బిజేపి అధికారంలోకి వస్తే ముస్లీంలకు ప్రస్తుతం ఇస్తున్న రిజర్వేషన్ లను తోలిగించి దళిత, గిరిజనులకు వాటిని పంచి పెంచి ఇస్తామని నిజామాబాద్ బిజేపి ఎంపి అభ్యర్థి ధర్మపూరి అరవింద్ అన్నారు. గురువారం పార్టి జిల్లా కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో అరవింద్ మాట్లాడుతు... బిజేపి పై చార్జిషీట్ వేసేంత స్థాయి సీయం రేవంత్ రెడ్డికి లేదన్నారు. ఓటుకు నోటు కేసులో సూప్రీం కోర్టు తన తీర్పును జూన్ 24న వెలువరించనున్న నేపథ్యంలో రేవంత్ రెడ్డి పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నారు అన్నారు. సూప్రీం కోర్టు తీర్పులో రేవంత్ రెడ్డికి జైలు శిక్ష పడితే ముఖ్యమంత్రి పధవికి రాజీనామా చేయాల్సి వస్తుందని ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టి ఎన్నికల మెనిపేస్టో భయంకరంగా ఉందన్నారు. నాటి ప్రధాని మన్ మోహన్ సింగ్ కుడా అదే చెప్పాడని నేడు రాహుల్ గాంధి దానిని వల్లే వేస్తున్నాడని ఆరోపించారు. కాంగ్రెస్ మెనిఫేస్టో అమలు చేయడం ద్వార భారత్ ను తాలీబాన్ లకు అడ్డగా మారుస్తారని ఆరోపించారు. ప్రపంచంలో భారత అర్థిక వ్యవస్థ ఐదో స్థానంలో ఉంటేనే దేశం పురోగతి ఈ విధంగా ఉందని మరోసారి మోడి ప్రధానీ ఐతే దేశం మూడోస్థానంలో ఉంటే దేవలప్ మెంట్

మిగతా 5లో..




# కాంగ్రెస్‌లో ఒంటరి పోరు... అలకల జోరు...

### ప్రచారంలోకి డి.సంజయ్ ఒంటరిగా...

### కనిపించని మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత

### అలిగిప కీలక నేతలు ...

### ప్రచారానికి దూరం






**(నిజామాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో, ప్రజాజ్యోతి, ఎడ్ల సంజీవ్)**
నిజామాబాద్ కాంగ్రెస్‌లో ఎన్నికల వేళ లుకలుకలు మొదలయ్యాయి. నిజామాబాద్ ఎంపి అభ్యర్థికి ఇది సవాల్‌గా మారింది. ముఖ్యంగా నిజామాబాద్ అర్బన్ కాంగ్రెస్ ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా వ్యవహారిస్తున్నారు. ప్రముఖుల కార్యక్రమాలకు తప్ప మిగతా ఎన్నికల ప్రచారంలో ముఖాలు కనిపించడం లేదు. ఇటీవల నిజామాబాద్ మాజీ మేయర్, కాంగ్రెస్ నాయకులు ధర్మపురి అరవింద్ ఒకే ఒక్కడుగా ప్రెస్‌మీట్ ఏర్పాటు చేయడం చర్చనీయాంశంగా మారింది. ఒంటరిగా లోక్‌సభ ఎన్నికల ప్రచారానికి సిద్ధం కావడం కొత్త చర్చకు దారి తీసింది. మరోవైపు కొందరు నేతలు అలకలతో ముఖం చాటేసారు. వీరిలో మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, గడుగు గంగాధర్ నామ మాత్రంగా కనిపిస్తున్నారు. వీరిద్దరి ఇటీవల నామినేషన్ పదవి కోసం ప్రయత్నం చేసి విఫలం అయ్యారు. ముఖ్యంగా నిజామాబాద్ అర్బన్‌లో నిజామాబాద్ అర్బన్ ఇంచార్జి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్అలీ వర్గం, పీసీసీ వర్కింగ్ ప్రసిడెంట్, ఎమ్మెల్సీ బోమ్మ మహేష్‌కుమార్ గౌడ్ వర్గం అంటు రెండు వర్గాలుగా విడిపోయారు. దీంతో ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా వ్యవహారించడంతో నిజామాబాద్ అర్బన్ కాంగ్రెస్‌లో ఎన్నికల ప్రచారం నామమాత్రంగా మారింది. ఏ వర్గం

మిగతా 5లో..

# ఉపాధి హామీ పనిని నిర్వీర్యం చేస్తున్న కేంద్రప్రభుత్వం



**సిరికొండ, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్**
ఉపాధి హామీ పనిని కేంద్రప్రభుత్వం నిర్వీర్యం చేస్తున్నదని, ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేసే కుట్రకు పునుకుంటున్నదని లిఐఎఫ్టియు మండల కార్యదర్శి బుర్ర హీరా భాయ్ ఆందోళన వ్యక్తం చేశారు.గురువారం మండలంలోని గడ్కోల్ గ్రామంలో ఉపాధి హామీ కూలీల పనులను పరిశీలించారు. అనంతరం అమే మాట్లాడుతూ..... కేంద్రంలో మతోన్మాద బిజెపి ప్రభుత్వం 2014లో అధికారంలోకి వచ్చినప్పటినుండి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్)కు ప్రభుత్వం సరిపడా నిధులు కేటాయించకుండా నిర్వీర్యం చేసేందుకు కుట్రలకు పాల్పడుతుందని, నిధులను తగ్గించడానికి అనేక సమస్యలు సృష్టించి పథకాన్ని పాతరపెట్టే ప్రయత్నం చేస్తుందని అన్నారు.ఇచ్చేది తక్కువ వేతనాలే అయినప్పటికీ వేసవికాలంలో ఎలాంటి ఉపాధి లేక కుటుంబాలను పోషించుకోలేక ఉపాధి పనికి వెళుతున్నారని అన్నారు.నేషనల్ మొబైల్ మానిటరింగ్ సర్వీస్ (ఎన్ ఎం ఎం ఎస్) పేరుతో మొబైల్ యాప్ ని ప్రవేశపెట్టడం కార్మికులకు సమస్య మొదలైనదని అన్నారు.

1) ఉపాధి హామీ కూలీలకు కొలతలతో సంబంధం లేకుండా రోజుకు 700 రూపాయలు ఇవ్వాలని,
2) వారానికి ఒకసారి మస్టర్, ప్లే సిప్పులను ఇవ్వాలని,
3) పెండింగ్లో ఉన్న వేతనాలను చెల్లించాలని,
4) వారానికి ఒకసారి వేతనాలు చెల్లించాలని,
5) ప్రభుత్వం ప్రమాద భీమా 10 లక్షలు అవకాశం

మిగతా 2లో..

## ప్రశ్నించే గొంతును గెలిపించండి...!!!!

### ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి..



**ముప్కాల్, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి)**
మండలంలోని నల్లూరు, నాగంపేట్ గ్రామాలలో గురువారం రోజు ఉదయం ఉపాధి హామీ కూలీలతో మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు

మిగతా 2లో..

## లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 25 :**
జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పీ సిపిఎన్డిటి ఆక్ట్ (గర్భస్తపూర్వ గర్భస్థ పిండలింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టం) జిల్లాస్థాయి సలహా సంఘం సమావేశం డిఎంహెచ్ఓ కార్యాలయం లోని డిఎం అండ్ హెచ్ ఓ చాంబర్లో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ డాక్టర్ ఎం సుదర్శనం

మిగతా 2లో..

# కౌంటింగ్ సెంటర్ ను సందర్శించిన జనరల్ అబ్జర్వర్



నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 25: : నిజామాబాద్ లోక్ సభ నియోజకవర్గ సాధారణ ఎన్నికల పరిశీలకులు ఎలిస్ వజ్ ఆర్ గురువారం ఓట్ల లెక్కింపు కేంద్రమైన సీ.ఎం.సీ కళాశాలను సందర్శించారు. నిజామాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్లోని నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, బోధన్, ఆర్మూర్, బాల్కొండ, జగిత్యాల, కోరుట్ల అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో పోల్ అయ్యే ఓట్ల లెక్కింపుతో పాటు నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్ అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించిన ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కూడా సీఎంసీలోనే చేపట్టనున్నారని అధికారులు అబ్జర్వర్ దృష్టికి తెచ్చారు. ఈ నేపథ్యంలో డిస్ట్రిబ్యూషన్, రిసీవింగ్ సెంటర్లను, ఆయా సెగ్మెంట్ల వారీగా ఓట్ల లెక్కింపు గదులు, పోలింగ్ ముగిసిన అనంతరం ఈవీఎంలను భద్రపరిచేందుకు స్ట్రాంగ్ రూమ్ ల వద్ద చేసిన ఏర్పాట్లు, వసతులను పరిశీలకులు ఎలిస్ వజ్ ఆర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియకు ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పర్యవేక్షణలో అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని అధికారులు అబ్జర్వర్ కు తెలిపారు. ఆమె వెంట జిల్లా కార్మిక శాఖ అధికారి యోహాన్, ఎస్సీ కార్పొరేషన్ ఈ.డీ రమేష్, మెప్మా పీ.డీ రాజేందర్, విజయేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# చివరి రోజున 28 నామినేషన్లు దాఖలు

## మొత్తం 42 మంది అభ్యర్థులు...90 నామినేషన్లు

నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 25: : నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ చివరి రోజైన గురువారం నిజామాబాద్ లోక్ సభ నియోజకవర్గ స్థానానికి 28 నామినేషన్లు దాఖలయ్యాయని రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అభ్యర్థిగా అరవింద్ ధర్మపురి నాల్గవ సెట్ నామినేషన్ సమర్పించారని అన్నారు. అదేవిధంగా బీజేపీ అభ్యర్థిగా మీసాల శ్రీనివాస్ రావు కూడా నామినేషన్ వేశారని అన్నారు. స్వతంత్ర అభ్యర్థిగా గంటా చరితారావు రెండవ సెట్ నామినేషన్ వేశారని అన్నారు. నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా విఠల్ మలావత్ ఇప్పటికే మొదటి సెట్ నామినేషన్ వేయగా, గురువారం మరో రెండు సెట్ల నామినేషన్ పత్రాలు సమర్పించారని అన్నారు. స్వతంత్ర అభ్యర్థిగా సాయి నిఖిల్ రెండు సెట్ల నామినేషన్లు వేశారని, బహుజన లెఫ్ట్ పార్టీ అభ్యర్థిగా అశోక్ గౌడ్ అబ్బగోని రెండవ సెట్ నామినేషన్ పత్రాలు దాఖలు చేశారని వివరించారు. అన్నా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎం.డీ.మన్సూర్ రెండు సెట్ల నామినేషన్లు సమర్పించారని, స్వతంత్ర అభ్యర్థి ఎం.డీ.జమీల్ కూడా ఇప్పటికే మొదటి సెట్ నామినేషన్ సమర్పించగా, గురువారం మరో రెండు సెట్ల నామినేషన్లు వేశారని కలెక్టర్ వివరించారు. స్వతంత్ర అభ్యర్థిగా వేముల విక్రమ్ రెడ్డి రెండు సెట్ల నామినేషన్లు వేశారని, యుగ తులసి పార్టీ అభ్యర్థిగా



జి.సాయికృష్ణ మూర్తి మరో సెట్ నామినేషన్ దాఖలు చేశారని, స్వతంత్ర అభ్యర్థిగా కొత్తకొండ శక్తిప్రసాద్ మొదటి, రెండవ సెట్ నామినేషన్లను సమర్పించారని బహుజన ముక్తి పార్టీ అభ్యర్థిగా దేవతి శ్రీనివాస్ నాల్గవ సెట్ నామినేషన్, స్వతంత్ర అభ్యర్థిగా పుప్పాల లింబాద్రి ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారని కలెక్టర్ వివరించారు. అలాగే, రాష్ట్రీయ మానవ్ పార్టీ అభ్యర్థిగా బోగిరి పోశం, స్వతంత్ర అభ్యర్థిగా తూముకూరు జీవన్ రెడ్డి, రెండు సెట్లు, స్వతంత్ర అభ్యర్థి చెంచుల అశోక్ రెండవ సెట్ నామినేషన్, గోపిచంద్రయ్య రెండు సెట్ల నామినేషన్లు, స్వతంత్ర అభ్యర్థిగా రాపెల్లి శ్రీనివాస్ నాల్గవ సెట్ నామినేషన్ పత్రాలను, స్వతంత్ర అభ్యర్థులు పుప్పాల లింబాద్రి, బీ.బీ.నాయక్ లు రెండవ సెట్ చొప్పున నామినేషన్లు వేశారని, స్వతంత్ర అభ్యర్థిగా వంతడ్పుల మహతేజ నామినేషన్ సమర్పించారని కలెక్టర్ తెలిపారు.

**మొత్తం 42 మంది అభ్యర్థులు...90 నామినేషన్లు**

కాగా, నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైన నాటి నుండి ముగిసేంత వరకు నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గ స్థానానికి 42 మంది అభ్యర్థులు, 90 నామినేషన్లు దాఖలయ్యాయని రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. రాపెల్లి సత్యనారాయణ (2 సెట్ల నామినేషన్లు), భుక్యా నందు (3 సెట్లు), రాగి అనిల్ (2 సెట్లు), గోవర్ధన్ బాజిరెడ్డి (4 సెట్లు), రాపెల్లి శ్రీనివాస్ (3 సెట్లు), కందెల సుమన్ (4 సెట్లు), అరవింద్ ధర్మపురి (4 సెట్లు), దేవత్ శ్రీనివాస్ (4 సెట్లు), ఆరె రాజేందర్ (3 సెట్లు), గంట చరితా రావు (2 సెట్లు), సయ్యద్ అస్గర్ (2 సెట్లు), మిర్యాలకర్ జయప్రకాశ్ (1 సెట్), యుగంధర్ గట్ల (2 సెట్లు), పోతు అశోక్ (1 సెట్), విఠల్ మాలావత్ (4 సెట్లు), కాట్రాజి ప్రశాంత్ (2 సెట్లు), కోటగిరి శ్రీనివాస్ (2 సెట్లు), కొత్తకొండ శక్తిప్రసాద్ (2 సెట్లు), బీ.బీ.నాయక్ (2 సెట్లు), మొహమ్మద్ జమీల్ (3 సెట్లు), అశోక్ గౌడ్ (2 సెట్లు), పోతు నవీన్ (2 సెట్లు), సాయికృష్ణ మూర్తి (3 సెట్లు), పోతు నాగార్జున (2 సెట్లు), గోలి నరేష్ (1 సెట్), ఎం.డీ.షాహెద్ ఖాన్ (2 సెట్లు), కొండూరు గంగాధర్ (1 సెట్), పానుగంటి రజితావాణి (1 సెట్), ముత్యం రఘు (2 సెట్లు), టీ.జీవన్ రెడ్డి (4 సెట్లు), చెంచుల అశోక్ (2 సెట్లు), దేశబోయిన లక్ష్మీనారాయణ (1 సెట్), మొగిలి రాజ్ కుమార్ (1 సెట్), పాలమూరు సాయినిఖిల్ (2 సెట్లు), మహమ్మద్ మన్సూర్ అలీ (2 సెట్లు), వేముల విక్రమ్ రెడ్డి ( 2 సెట్లు), పుప్పాల లింబాద్రి (2 సెట్లు), బేగరి పోశం (1 సెట్), తూటుకూరి జీవన్ రెడ్డి (1 సెట్), గోపి చంద్రయ్య (2 సెట్లు), మీసాల శ్రీనివాస్ రావు (1 సెట్), వి.మహతేజ (1 సెట్) చొప్పున నామినేషన్లు దాఖలయ్యాయని రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వివరించారు.

# పరీక్ష తప్పిన విద్యార్థులు అధైర్య పడొద్దు...!!!

### ఎస్ఐ భాస్కరా చారి..



ముప్కాల్, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి) ఇంటర్ ఫలితాలలో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలిపారు ముప్కాల్ ఎస్ఐ భాస్కరా చారి.. ఈ సందర్భంగా వారు గురువారం రోజు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇంటర్ ఫలితాల్లో ఫెయిల్ అయిన విద్యార్థులెవరు అధైర్య పడొద్దని, నిరాశకు లోనై క్షణికావేశంలో ఎటువంటి తప్పుడు నిర్ణయాలు తీసుకోవద్దని అన్నారు. పరీక్ష తప్పినంత మాత్రాన జీవితం కోల్పోయినట్టు కాదని కొత్త అవకాశాలను సృష్టించుకుని పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు. తల్లిదండ్రులు వారి వారి పిల్లలకు మనోధైర్యాన్ని ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. దేశ భవిష్యత్తు నిర్మాణంలో యువతదే కీలకపాత్ర అని చిన్న చిన్న కారణాలతో జీవితాలను నాశనం చేసుకోవద్దని అన్నారు. పరీక్షల్లో తప్పి, జీవితంలో విజయం సాధించిన వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని హితబోధన చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులకు సైతం ఈ సందర్భంగా సూచనలను తెలియజేశారు. ఫలితాల్లో తప్పిన పిల్లల పట్ల కోపాన్ని చూపకుండా, వారికి భవిష్యత్తుపై భరోసాను అందించాలని కోరారు..

# ప్రశ్నించే గొంతును గెలిపించండి...!!!!

(మొదటిపేజీ తరువాయి..)

మాట్లాడుతూ ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ, అటు కేంద్రంలో బీజేపీ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చాలంటే ప్రజల పక్షాన గొంతుకై ప్రశ్నించే బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ ను గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అందుకు మీ అమూల్యమైన ఓటును కారు గుర్తుకు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు భూమేశ్వర్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు సామ వెంకట్ రెడ్డి, బద్దం నర్సారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు సత్యనారాయణ, ఉమ శంకర్, ఆకుల రాజారెడ్డి, భూమేశ్వర్, నవీన్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు..

# లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు

(మొదటిపేజీ తరువాయి..)



మాట్లాడుతూ లింగ నిర్ధారణ పరీక్షలు చేసే స్కానింగ్ సెంటర్ ల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్కానింగ్ సెంటర్లను సీజ్ చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. జిల్లాలో లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న మండలాలో ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించడమే కాకుండా మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా సమాఖ్య మొదలగు వారి ఆధ్వర్యంలో నిర్వహించే అన్ని సమావేశాల్లో లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టంపై, లింగ సమానత్వము, లింగ వివక్ష , బేటి బచావో బేటి పడావో పై అవగాహన సదస్సులను నిర్వహించడం జరుగుతుందని అదేవిధంగా మహిళల కి ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎం ,ల ద్వారా గృహ సందర్శనలో మరియు అమ్మఒడి కార్యక్రమంలో ఆడపిల్ల ప్రాధాన్యతపై అవగాహన కల్పించడం జరుగుతుంది .గత మీటింగ్ నుండి ఇప్పటివరకు వైద్య సిబ్బందికి , మరియు పర్యవేక్షక సిబ్బందికి డివిజన్ల వారీగా అవగాహన నిర్వహించడమే కాకుండా డిగ్రీ స్థాయిలో మహిళా కళాశాలలో పిసిపి ఎన్ డి టి ఆక్ట్ పై బేటీ బచావో బేటీ పడావో పై అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగింది అదేవిధంగా కన్వర్జేన్సీ లో భాగంగా అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎమ్స్, వివో ప్రెసిడెంట్లకు అన్ని మండలాల్లో బేటీ బచావో బేటి పడావో, లింగ వివక్ష, లింగసమానత్వం, పై ఒకరోజు అవగాహన వర్క్షాప్ నిర్వహించడం జరిగింది. న్యూ స్కానింగ్ సెంటర్స్ రిజిస్ట్రేషన్ కోసం మనకు మూడు, అదేవిధంగా రెన్యువల్ రిజిస్ట్రేషన్ కోసం 11, అదేవిధంగా క్యాన్సలేషన్ ఆఫ్ స్కానింగ్ సెంటర్స్ గా మూడు చేయడం జరిగిందని ఈ సందర్భంగా కమిటీ సభ్యులకు తెలియజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు వారి వారి అభిప్రాయాలని తెలియజేయడమే కాకుండా కమిటీ సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గైనకాలజిస్ట్ డాక్టర్స్ రోహిణి, చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ శరణ్య, రేడియాలజిస్ట్ డాక్టర్ శ్రావణి, %లా% డాక్టర్ వెంకటేష్, డ్రగ్ ఇన్స్పెక్టర్ శ్రీలత, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు రాధా, స్వచ్ఛంద సేవా సంస్థ నుండి ఆరోగ్య చైతన్య వేదిక రాష్ట్ర కన్వీనర్ ఘన్పూర్ వెంకటేశ్వర్లు, మెప్మా నుండి కల్పన, ఐసిడిఎస్ నుండి సౌమ్య, డెమో గంగాధర్, ఏవో చందర్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనిని నిర్వీర్యం చేస్తున్న కేంద్రప్రభుత్వం

(మొదటిపేజీ తరువాయి..)

కల్పించాలని, ప్రమాద సేవతో చనిపోయిన కుటుంబాలకు 50 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని, 6) జాబ్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి రెండు వందల 50 రోజులు పని కల్పించాలని, రోజుకు 700 రూపాయలు వేతనం ఇవ్వాలని, 7) పని ప్రదేశంలో ఓఆర్ఎస్, మెడికల్ కిట్లు, మంచినీళ్లు,టెంటు సౌకర్యం,వైద్య సౌకర్యం సదుపాయాలు కల్పించాలని, గడ్డ పలుగులు,పారలు, బొచ్చెలు (తట్టలు) ప్రభుత్వమే అందరికీ ఇవ్వాలని, 8) ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న మేట్లను వాళ్ళ అందరిని ప్రభుత్వ ఉద్యోగులగా గుర్తించాలని, ఈఎస్ఐ,పిఆర్సి ని అమలు చేయాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సస్పెండ్ చేసిన ఎఫ్ ఏ లను మళ్లి విధుల్లోకి తీసుకోవడానికి ఏపీఓ,టిఏలు ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. సస్పెండ్ చేసిన ఎఫ్ఏ లను తక్షణమే తొలగించి ఉపాధి హామీ పనిని కాపాడవలసిన బాధ్యత ఎంపీడీవో, ఏపీవో ల మీద ఉందని వారన్నారు. దొంగ చేతికి తాళాలు అప్ప చెప్పే విధంగా ఏపీవోలు వ్యవహరిస్తున్నారని వారు దుయ్యబట్టారు. గడ్కోలు గ్రామంలో సస్పెండ్ చేయబడిన లింగంపల్లి స్వామి పైన వీరికి ఎందుకు అంత మక్కువ అని వారు ప్రశ్నించారు. గడ్కోలు గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ అయినా లింగంపల్లి స్వామిని నాలుగు సార్లు సస్పెండ్ చేసిన, పై అధికారులు అతనిపై సస్పెన్షన్ వేటు వేసిన, మండల అధికారులు ఎందుకు ఆయన పైన మక్కువ చూపుతున్నారు అని ఉపాధి హామీ కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎంపీడీవో నిర్లక్ష్యమా లేదా ఏపీవో నిర్లక్ష్యమా అర్థం కాని పరిస్థితిలో ఉపాధి హామీ కూలీలు ఉన్నారు అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు, ఐ ఎఫ్ టి యు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# మే 5న కబడ్డీ జిల్లా సంఘము ఎన్నికలు

**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 25:**
ఏప్రిల్ 12న స్థానిక DSA స్విమ్మింగ్ పూల్ లో ఆవరణలో నిర్వహించిన జిల్లా కబడ్డీ కార్యవర్గ సంఘ సమావేశంలో నూతన నూతనంగా అనగా 2024 నుంచి 2028 కాల పరిమితి గాను ఎన్నికలను జరపాలని తీర్మానించి సదరు ఎన్నికలను సజావుగా నిర్వహించుటకు గాను ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా బొబ్బిలి చిన్నారెడ్డిని జిల్లా కమిటీ సంఘ ప్రధాన కార్యదర్శి అంద్యాల లింగన్న గారు నియమించారు. దానిని నేను సమ్మతించి ఈ క్రింద తెలిపిన ఎన్నికలకు సంబంధించిన విధానాన్ని తెలియజేయడం జరిగింది. 2024 2028 నాలుగు సంవత్సరాల కాల పరిమితిగాను క్రింద తెలిపిన స్థానాలకు ఎన్నికలు నిర్వహించబడును అధ్యక్షులు, ఉపాధ్యక్షులుగా ఐదుగురు, ప్రధాన కార్యదర్శిగా ఒకరు, సంయుక్త కార్యదర్శి ఐదుగురు, కోశాధికారిగా ఒకరు,కార్యవర్గ సభ్యులుగా 9మంది ఎన్నికలు జరుగును. ఈ ఎన్నికలకు గాను నామినేషన్ ప్రక్రియ ఎన్నికలు స్థానిక DSA స్విమ్మింగ్ పూల్ లో జరుపబడును. ఉదయం 10 గంటల నుంచి నిర్వహించబడును మండల అధ్యక్ష కార్యదర్శులు ఈ ఎన్నిక విధానంలో భాగంగా ఓటు హక్కును వినియోగించుకుంటారు 26 -4 -2024న నామినేషన్ల నామినేషన్ పేపర్ల వితరణ రెండు గంటల నుంచి ఐదు గంటల వరకు తీసుకోనవలెను. 28 4 2024 రోజున అభ్యర్థుల నుండి నామినేషన్ స్వీకరణ 12 గంటల నుండి 5 గంటల వరకు నామినేషన్లు స్వీకరించబడును. 29- 4- 2024 రోజున నామినేషన్ల పరిశీలన భారీ లో ఉన్న అభ్యర్థుల జాబితా వెల్లడించబడును 30-4- 2024 రోజున నామినేషన్ లో ఉపసంభరణ 12 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు. 1-05- 2024 బరి లో ఉండే అభ్యర్థుల జాబితా వెల్లడి. 5-5- 20 24 న ఉదయం 10 గంటలకు సర్వసభ్యసమావేశము తదుపరి అదే రోజున రహస్య బ్యాలెట్ విధానం ద్వారా స్థానిక డీఎస్సీ స్విమ్మింగ్ పూల్ సుభాష్ నగర్ ఆవరణలో ఎన్నికలు నిర్వహించబడతాయని ఎన్నికల రిటర్నింగ్ అధికారి చిన్నారెడ్డి ఒక ప్రకటనలు తెలిపారు.

# ఉపాధిహామీ కూలీలతో ముచ్చటించిన దర్పల్లి జడ్పిటిసి

**సిరికొండ, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్**
మండలంలోని తుంపల్లి,వర్జిన్ తాండ గ్రామపంచాయతీ పరిధిలో పనిచేస్తున్న సుమారు 3వందల మంది ఉపాధిహామీ కూలీలను గురువారం దర్పల్లి జడ్పిటిసి బాజిరెడ్డి జగన్ మోహన్ పని ప్రదేశంలో కలిసి ముచ్చటించారు.కేంద్రం అన్నివసతులు కల్పిస్తుందని,పని ప్రదేశంలో టెంట్ తప్పకుండా ఉండాలని అన్నారు.అనంతరం తాటిపల్లి మాజీ ఉప సర్పంచ్ కొక్కెర లక్ష్మణ్ అనారోగ్యంతో మరణించడంతో ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రఘాడ సానుభూతి తెలియజేశారు.అనంతరం పోతునూర్ జీవన్ నాయక్ వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి భర్త రాజేందర్,మండల తెరాస అధ్యక్షుడు శ్రీనివాస్, మాజీ సొసైటీ చెర్మెన్ మైలారం గంగారెడ్డి, ఆకుల తిరుమల్, మాజీ సర్పంచ్ నర్సయ్య,అజయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# దోమలు పుట్టకుండా చూడాలి అవి కుట్టకుండా చూడాలి

**సిరికొండ,ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్**
దోమలు పుట్టకుండా చూడాలని, ఒకవేళ అవి పుట్టినట్లయితే కుట్టకుండా చూసుకొని జాగ్రత్త పడాలని మండల వైద్యాధికారి డాక్టర్ అరవింద్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ప్రపంచ మలేరియా దినోత్సవం పురస్కరించుకొని ప్రధాన వీధుల గుండా ర్యాలీగా వెళ్లి ప్రజలకి అవగాహన కల్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..... ముందుగా దోమలు కుట్టినట్లయితే సంభవించే వ్యాధులు బోదకాలు, డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా తదితర వ్యాధులు సంభవిస్తాయని, వీటి జాగ్రత్త కోసం వ్యక్తిగతంగా పరిశుభ్రతను పాటించాలని, ఇంటిలో చుట్టుపక్కల నీరు నిల్వ ఉండకుండా చూడాలని, నీరు నిల్వ ఉన్నట్లయితే దోమలు నీటిపైన గుడ్లు పెడతాయని, తద్వారా అభివృద్ధి చెంది ఇండ్లలోకి ప్రవేశించి మానవుల యొక్క రక్తాన్ని పీల్చి ఒకరి నుండి ఒకరికి వ్యాధిలను సంక్రమింపజేస్తాయని తెలిపారు. గ్రామంలో



ప్రధాన వీధులలో, ఇంటిపక్కల, డ్రైనేజీ వ్యవస్థను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని, బ్లీచింగ్ పౌడర్ పిచికారి చేయించాలని, ఇంటి ముందర కొబ్బరి బోండాలు, టైర్లు, డ్రమ్ములు తదితరాలు నీటితో నిల్వ ఉండేటట్లు చూసుకోవద్దని ఇలాంటి జాగ్రత్తలు పాటించినట్లయితే దోమలను నివారించవచ్చని తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రత ఎంత ముఖ్యమో పరిసరాల పరిశుభ్రత కూడా అంతే ముఖ్యమని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ అనంతరావు, హెల్త్ అసిస్టెంట్ రమేష్, ఏఎన్ఎంలు, సూపర్వైజర్లు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి అబాకస్ వేదిక్ మ్యాథ్స్ పోటీలకు సత్యశోధక్ పాఠశాల విద్యార్థుల ఎంపిక



**సిరికొండ, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్**
విశ్వం ఎడ్యుటెక్ స్కూల్ లాబ్స్ ఆధ్వర్యంలో ఈనెల 28 ఆదివారం రోజున పి. యన్. యం. హైస్కూల్ హైదరాబాద్ లో జరిగే జాతీయ స్థాయి అబాకస్, వేదిక్ మ్యాథ్స్ పోటీలకు సత్యశోధక్ పాఠశాలకు చెందిన ఏడుగురు విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ రావుట్ల నర్సయ్య తెలిపారు. గత ఫిబ్రవరి మాసం హైదరాబాద్ లో నిర్వహించిన రాష్ట్రస్థాయి అబాకస్, వేదిక్ మ్యాథ్స్ వివిధ విభాగాల పోటీలలో ఛాంపియన్ షిప్ సాధించిన పాఠశాలకు చెందిన విద్యార్థులు టి. శివాని,యన్. కార్తీక, కె.అనన్య పాటిల్, వి. సాద్వి లు అబాకస్ లో పి. యశ్వంత్, వి. వైశ్విక, పి. నవ్యశ్రీ లు వేదిక్ మ్యాథ్స్ లో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనారు. పాఠశాల నుండి రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొన్న ఏడుగురికి ఏడుగురు అత్యంత ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికకావడం విశేషం. ఎంపికైన విద్యార్థులకు నేడు పాఠశాలలో ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య, విశ్వం ఎడ్యుటెక్ స్కూల్ లాబ్స్ రీజినల్ ప్రతినిధి మారుతి జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనటకు ప్రవేశ పత్రాలు అందించి అభినందిచడమైనది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య మాట్లాడుతూ... విద్యార్థులు పటిష్ట సమయపాలన, నైపుణ్యంతో అభ్యాసం చేస్తూ, జాతీయ స్థాయి పోటీ పరీక్షలలో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గంగారెడ్డి, శంకర్, రాజు, వనిత, జ్యోతి, సాహితీ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థి కి సన్మానం



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 25:**
ఇంటర్ ఫలితాల్లో బోధన్ ఉషోదయ కళాశాల విద్యార్థులకు ఎంపీసీ లో 993/1000 మార్కులతో స్టేట్ ఫస్ట్ వచ్చిన విద్యార్థి కడెం అనిత , మరియు బైపిసి లో. కర్రుల్ అయిన్ 989/1000 మార్కులతో జుక్కెలె పూజ 987/1000 దచిక్లి పూజిత ఎం.పి.సి 467 / 440 సలమా తపస్సు 436/ 440 అమీనా బేగం 491/500 రాష్ట్ర స్థాయి మార్కులు సాధించిన విద్యార్థులకు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కార్యాలయం లో డిఐ.ఇ.ఓ రవికుమార్ సన్మానం చేశారు. ఈ సందర్భంగా డి.ఐ.ఇ.ఓ రవికుమార్ మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా నుంచి రాష్ట్రంలో నెం-1 ర్యాంకు సాధించిన విద్యార్థినికి శుభాకాంక్షలు తెలిపారు. కళాశాల చైర్మన్ సూర్య ప్రకాష్, డైరెక్టర్ దుష్యంత్, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.



# మోడీ మళ్ళీ గెలిస్తే ప్రజలు ప్రజాస్వామికవాదులు జైళ్లపాలే

## పార్లమెంటు ఎన్నికలలో ప్రమాదకర ఫాసిస్ట్ బిజెపిని ఓడిద్దాం

## సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు వి. ప్రభాకర్ పిలుపు

**సిరికొండ, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్**
మత రాజకీయలను తన ఎజెండాగా ఎంచుకున్న మోడీ మళ్ళీ గెలిస్తే ప్రజలు, ప్రజాస్వామికవాదులు జైళ్లపాలేనని, జైళ్ళే వీళ్ళనివాసలు అయ్యేప్రమాదం వస్తుంది అని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు వి. ప్రభాకర్ ఆందోళన వ్యక్తం చేశారు. సిరికొండ మండల కేంద్రంలో సిపిఐఎంఎల్ మాస్ లైన్ సిరికొండ మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం "ప్రజావ్యతిరేఖ, ఫాశిస్టు బిజెపిని ఓడించండి" అన్న అంశంపై రాజకీయ పార్టీల ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హజరైన అయన మాట్లాడుతు.... బడా కార్పొరేట్ వర్గాలు అదాని, అంబానీలకు అనుకూలంగా భారతదేశాన్ని, ప్రజలను మధ్యయుగాలలోకి తీసుకుపోవ దానికి



మూఢనమ్మకాలను, మనువాద చాందస భావాలను నూరిపోస్తూన్నారని, భారత రాజ్యాంగాన్ని మార్చి వేయటానికి కుట్రలు జరుగుతున్నాయని, మతోన్మాద ప్రమాదం నుండి లౌకిక, ప్రజాస్వామిక విలువలను కాపాడుకొనుటకు 18వ పార్లమెంటు ఎన్నికలలో బిజెపి, ఆర్ఎస్ఎస్ దాని మిత్రపక్షాలను ఓడించాలని అయన పిలుపునుఇచ్చారు. లిసిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర రాష్ట్ర నాయకులు పి. రామకృష్ణ మాట్లాడుతు....లి భారతదేశము వందల వేల సంవత్సరాల నుండి అన్ని మతాలకు నిలయమైనదని, అంటరాని వారు ముస్లింలలో, క్రిస్టియన్లలో చేరారని, నేడు బిజెపి, ఆర్ఎస్ఎస్ సంఘ్ పరివార శక్తులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, చరిత్రకారులు, లౌకికవాదులకు వ్యతిరేకమైన చర్యలను చేపట్టి విధ్వంస రచనకు పూనుకున్నదని ఆయన విమర్శించారు. మైనార్టీలకు పౌ రసత్వం లేదంటున్నారనిఅన్నారు. కాంగ్రెస్ మండల కమిటీ అధ్యక్షులు బాకారం రవిలి మాట్లాడుతు.... ఎన్నికలోస్తేనే మోడీకి రాముడు,కృష్ణుడు అంటు నీచరాజకీయాలు చేస్తున్నారని అన్నారు. ఇక్కడ అరవింద్ మోడీపై ఆధారపడితె అక్కడ మోడీ రాముడిపై ఆధారపడుతు న్నాడు అన్నారు. మణిపూర్ లో మైనార్టీలను ఊచకోత కోశారని, వారసత్వాన్ని నిరూపించుకోవాలని లేనియెడల, కాన్సన్ట్రేషన్ క్యాంపులలో బంధించడా నికి అస్సాంలో జైళ్ల ను కట్టారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్ఎస్ఎస్ సిద్ధాంతమే ఫాసిస్టు సిద్ధాంతమని, మెజారిటీ మైనార్టీలుగా ప్రజలను విభజిస్తూ, కుల వ్యవస్థను పోషిస్తూన్నారనీ అన్నారు. ఈ సమావేశంలో సిరికొండ పిఏసీఎస్ ఛైర్మెన్ చెల్లెం. గంగాధర్,రావుట్ల సొసైటీ డైరెక్టర్ బి. బాబన్న, కాంగ్రెస్ నాయకులు దెగం. సాయన్న, చందర్, బంగ్లా. నర్సారెడ్డి, ఏఐపీకేఎంఎస్ జిల్లా నాయకులు ఈ. రమేష్, కెవిపిఎస్ అధ్యక్షులు మాల్యాల. సుమన్, నర్సింగ్ లు ప్రసంగించారు.సిపిఐఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కమిటీ సభ్యులు ఆర్. దామోదర్, ఎం. లింబాద్రి,జీ. సాయిరెడ్డి, బి. కిషోర్, మండల నాయకులు ఎండీ. అనీష్, జి. బాల్ రెడ్డి, జి. ఎర్రన్న ఎస్. కిషోర్, బి. సర్పంచ్ సాయిలు, కె. రామన్న తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిభిరం....



**రుద్రూర్, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి):** లయన్స్ క్లబ్ ఆఫ్ రుద్రూర్ ఆధ్వర్యంలో విలేజ్ డెవలప్మెంట్ కమిటీ బొప్పాపూర్ వారి సహకారంతో రుద్రూర్ మండలంలోని బొప్పాపూర్ గ్రామంలో గురువారం రోజు గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ వారి సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 252 మంది రోగులను పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మ్యామోగ్రాం పరీక్షలు 51, ప్యాప్స్మియర్ 30 పరీక్షలు, ఎక్స్రే 42 మందికి బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులను ఉచితంగా ఇవ్వడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి విలేజ్ డెవలప్మెంట్ కమిటీ ఆధ్వర్యంలో విలేజ్ డెవలప్మెంట్ కమిటీ అధ్యక్షులు పట్ల సురేష్, సభ్యులు కుర్మాజీ సాయిలు, గ్రామ కమిటీ సహకారంతో ఈ యొక్క ఉచిత క్యాంప్ ని నిర్వహించారు. ఈయొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జెడ్పిటిసి నారోజీ గంగారాం, లయన్స్ జిల్లా గవర్నర్ లయన్ వేమూరి లక్ష్మీ, గ్రామ సభ్యులు నందిగామ కృష్ణ, నారోజీ లచయ్య, బుర్కా హన్మాండ్లు, కుర్మాజీ గంగారాం, సంతోష్ పటేల్, గ్రేస్ కాన్సర్ ఫౌండేషన్ నుండి డాక్టర్ రవీంద్ర నాథ్ సూరి, క్యాంప్ కో ఆర్డినేటర్ వెంకట సాయి, సుబ్బారావు, విమల్, సురేష్, మైకేల్, రాకేష్, కల్యాణి, నసీమ, రేవతి, నడికుడి రాజు క్లబ్ అధ్యక్షులు లయన్ శ్యామ్ సుందర్ పహడే, కోశాధికారి లయన్ కేవీ మోహన్, సభ్యులు డాక్టర్ శంకర్, రోగులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి చిన్నారులను బడిలో చేరిక

**రెంజల్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 24 :** గ్రామీణ ప్రాంతాలలో విద్యార్థులకు మంచి విద్య బోధనను అందించేందుకై చిన్నారులకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అవగాహన కల్పిస్తూ వారిని ఉన్నత విద్యకు అభ్యసించేందుకై అంగన్వాడీలో చేర్పించిన చిన్నారులను ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న విద్యార్థులను ప్రైమరీ పాఠశాలలోకి చేరిక చేసినట్లు అంగన్వాడి కార్యకర్తలు తెలిపారు. బుధవారం రెంజల్ మండల కేంద్రంలోని 4 అంగన్వాడి కేంద్రాల పరిధిలో గల విద్యార్థులను గ్రామంలోని ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలో చేర్పించినట్లు వారు తెలిపారు. విద్యార్థులకు మంచి విద్యాబోధన అందించేందుకు ప్రభుత్వ పాఠశాల మౌలిక వసతులతో ఏర్పాటు ఉండడంతో వారికి విద్యాబోధన అందించాలని లక్ష్యంతో ప్రైమరీ పాఠశాలలో చేర్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజేందర్ రావు, అంగన్వాడి కార్యకర్తలు సురేఖ, సుజాత, రజిత ,రాజ్యలక్ష్మి, విద్యార్థిని తల్లిదండ్రులు తదితరులున్నారు.



# తెలంగాణ ఇంటర్ ఫలితాలలో మైనారిటీ రెసిడెన్షియల్ గురుకుల కళాశాల ప్రభంజనం



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 25** తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ గురుకుల సొసైటీ యొక్క ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ ప్రథమ మరియు ద్వితీయ సంవత్సర ఫలితాలలో తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీ నాగారం నిజాంబాద్ విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారని ఆర్ ఎల్ సి నిజామాబాద్ యం. ఏ. బషిర్ ఒక్క ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టుదల కృషి ఉంటే మనుషులు ఋషులవుతారని ఆయన అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ సూర్యకాంత్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి అభిబా సైదా, కాలేజీ కోఆర్డినేటర్ ప్రవీణ్కుమార్ ను మార్కులు సాధించిన ఆయన అభినందించారు. అధ్యాపక బృందాన్ని అభినందించారు. ఎంపీసీ మొదటి సంవత్సరంలో సయ్యద్ హర్షలాన్ 470 మార్కులకు 466 మార్కులు సాధించారు. రాహుల్ 463 /470, సాయి కళ్యాణ్ 462 /470, ఎండి అష్రఫ్ 462 /470, వినోద్ 459 /470. బైపీసీ మొదటి సంవత్సరంలో ఎండి సర్ఫరాజ్ 437 /440, భార్గవ్ 436/440, ఫైజాన్ అలీ 428 /440. సీ ఈ సీ మొదటి సంవత్సరంలో ఎండి సోఫియా న్ 464 /500, కే. ఆనంద్. 459/500, ఎంపీసీ రెండవ సంవత్సరంలో రషీద్ అన్సారీ 961/1000, అబ్దుల్ గని 949 /1000, బైపీసీ రెండో సంవత్సరంలో ప్రేమ్ సాగర్ 970 /1000, దినేష్ 935 /1000. సి ఈ సి రెండవ సంవత్సరంలో ఎండి అది నాన్ 872/1000 ఓవరాల్ కాలేజీలో పాస్ పర్సంటేజ్ 94 శాతం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అర్ ఎల్ సి ఎం ఏ బషీర్ కళాశాల ప్రిన్సిపాల్ సూర్యకాంత్ రెడ్డి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సూర్యకాంత్ రెడ్డి మాట్లాడుతూ జరగబోయే ఎంసెట్ పరీక్షల్లో కూడా విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి సాధిస్తారని దిమా వ్యక్తం చేశారు.

# సజావుగా సర్వసభ సమావేశం...!!!!



**ముప్కాల్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 25 :** ముప్కాల్ మండల సర్వసభ్య సమావేశం గురువారం రోజు ఉదయం 11గంటలకు ఎంపీపీ సామ పద్మ అధ్యక్షతన నిర్వహించారు. వివిధ రంగాలకు చెందిన పలు అంశాలపై సమావేశంలో చర్చించారు. మొదటగా వ్యవసాయంపై సుదీర్ఘంగా చర్చించారు. సభ్యులు అడిగిన ప్రశ్నలకు వ్యవసాయాధికారి రాజ్ కుమార్ సమాధానం అందించారు. విద్యుత్, మినరల్ వాటర్, సాగునీటి తదితర అంశాలపై మాట్లాడారు. ప్రస్తుతం పదోతరగతి పూర్తి చేసిన అర్బన్, సెమి అర్బన్ అనగా తల్లి లేదా తండ్రి లేని పిల్లలకు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ కళాశాల హైదరాబాద్ లో ఉచితంగా చేర్పుకోవడం జరుగుతుందని ఐసీడీఎస్ సూపర్ వైజర్ మాధవి ఈ సందర్భంగా సమావేశంలో తెలిపారు. విద్యార్థులకు హాస్టల్ వసతి సౌకర్యాలు వుంటాయని అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో మహమ్మద్ ముజాఫరోద్దీన్, ఎంపీవో భరత్ చంద్ర, డిప్యూటీ తహసీల్దార్ శ్రీకాంత్, పంచాయతీ సెక్రటరీలు, ఎంపీటీసీ సభ్యులు, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# సప్లిమెంటరీ పరీక్షల ఫీజు చెల్లించండి...

## ఇంటర్ విద్య అధికారి



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 25** ఇంటర్ ఫలితాలలో ఫెయిల్ అయిన విద్యార్థులు మే నెల రెండవ తేదీ లోగా ఆయా కళాశాలలలో ఫీజులు చెల్లించాలని జిల్లా ఇంటర్ విద్యా అధికారి శ్రీ టి . రవి కుమార్ తెలియజేశారు. ఫెయిల్ అయిన విద్యార్థులకు మే 24 వ తేదీ నుండి సప్లిమెంటరీ పరీక్షలు ఉంటాయని తెలిపారు. ఇంటర్ బోర్డు కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ ,ప్రైవేటు, రెసిడెన్షియల్ అన్ని కళాశాలలో విద్యార్థుల నుండి బోర్డు నిర్ణయించిన మేరకు ఫీజులను వసూలు చేయాలని జిల్లా ఇంటర్ విద్య అధికారి ఆదేశించారు. అధిక ఫీజులు వసూలు చేసే వారి పై బోర్డ్ నిబంధనల మేరకు కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. విద్యార్థులు మార్కులలో ఇంప్రూవ్ మెంట్ కోసం కూడా ఫీజులు చెల్లించాల్సి ఉంటుందని తెలియజేశారు. మార్కుల రీకౌంటింగ్, రీవాల్యుయేషన్ కోసం ఆన్లైన్ ద్వారా ఫీజులు చెల్లించాలని తెలిపారు. రీకౌంటింగ్ కు 100 రూపాయలు, రీవాల్యుయేషన్ కు 600 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందని జిల్లా ఇంటర్ విద్యా అధికారి తెలియజేశారు. ప్రభుత్వ , ఎయిడెడ్, రెసిడెన్షియల్ ప్రైవేటు తో పాటు అన్ని జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ లు తమ కళాశాల లాగిన్ ల ద్వారా విద్యార్థుల నుండి ఫీజులను వసూలు చేసి ఇంటర్ బోర్డు కు చెల్లించాల్సి ఉంటుందని తెలియజేశారు.

# మలేరియా దినోత్సవం పై అవగాహన ర్యాలీ



**రెంజల్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 25 :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి గాంధీ చౌక్ వరకు ప్రధాన వీధుల గుండా ప్రపంచ మలేరియా దినోత్సవం లో భాగంగా ర్యాలీని నిర్వహించినట్లు వైద్య అధికారిని ప్రమోదిత తెలిపారు. గురువారం మండల కేంద్రంలో దోమకాటు నుండి రక్షించుకోండి దోమతెరలు వాడాలి. ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించాలి అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ కొనసాగింది. దోమల నివారణ కొరకు తగు జాగ్రత్తలు తీసుకోవాలి, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి, గుంతలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి, దోమ తెరలు వాడాలన్నారు.జ్వరం వస్తే వెంటనే ఆరోగ్య కేంద్రానికి వచ్చి రక్త పరీక్షలు చేయించుకోవాలి, మందులు వాడాలి అన్నారు.అనాఫిలిస్ దోమ ద్వారా మలేరియా జ్వరం వస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తీర్ణ అధికారి కారిపే రవీందర్, రాణి, సూపర్వైజర్ మాలంబి, ఉజ్మ, ఇమ్రాన్, లక్ష్మీనారాయణ, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓటర్ స్లిప్పుల అందజేత



**రెంజల్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 25 :** రాబోయే పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఓటర్ స్లిప్పులను అందజేస్తున్నట్లు తాహసీల్దార్ ఎంఎ ఖాలిం తెలిపారు. గురువారం రెంజల్ మండలంలోని కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో అంగన్ కార్ వాడి కార్యకర్తలు, బూత్ స్థాయి కార్యకర్తలతో కలిసి ఓటర్ స్లిప్పులను అందజేసినట్లు తాసిల్దార్ పేర్కొన్నారు. మే 13న నిజామాబాద్ పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకునేందుకై ఓటర్స్ స్లిప్పులను అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ స్థాయి అధికారులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# బి.ఎడ్. సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలు ఏడవరోజు ప్రశాంతంగా జరిగాయి

**తెలంగాణ యూనివర్సిటీ ప్రజా జ్యోతి ఏప్రిల్ 25:** తెలంగాణ విశ్వవిద్యాలయ పరిధిలో బి.ఎడ్. మొదటి సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలు ఏడవరోజు ప్రశాంతంగా జరిగాయి. ఈరోజు జరిగిన పరీక్షలకు 412 మంది విద్యార్థులకు 388 మంది విద్యార్థులు హాజరయ్యారు 24 మంది గైరాజరయ్యారు.

బి.ఎడ్ పరీక్ష కేంద్రాలు

గిరిరాజ్ గవర్నమెంట్ డిగ్రీ కాళాశాల నిజామాబాద్, ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల కామారెడ్డి, ఎస్ ఆర్ ఎన్ కే ప్రభుత్వ డిగ్రీ కాళాశాల బాన్సువాడ,ప్రభుత్వ డిగ్రీ కాళాశాల ఆర్మూర్, ప్రభుత్వ డిగ్రీ కాళాశాల బోధన్ సెంటర్ ల లో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఆడి సెల్ డైరెక్టర్ ఆచార్య ఘంటా చంద్రశేఖర్ గారు తెలిపారు.

# కాంగ్రెస్‌లో ఒంటరి పోరు... అలకల జోరు...

(మొదటిపేజీ తరువాయి..)

నాయకుడు వస్తే అ వర్గం నేతలు ఉంటున్నారు. దానికి తోడు నిజామాబాద్ అర్బన్ ఇంచార్జిగా కామారెడ్డికి చెందిన షబ్బీర్‌అలీకి ఇవ్వడం కూడా కొంత వ్యతిరేకత మొదలు అయింది. మరోపక్క నిజామాబాద్ అర్బన్ టికెట్ ఆశించి భంగపడిన సంజయ్ ఎన్నికల ప్రచారం చేసేందుకు సిద్ధం అయ్యారు. ఈ మేరకు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. అయితే ఇక్కడ ధర్మపురి సంజయ్‌కు ప్రోటోకాల్ సమస్య రావడంతో ఇబ్బందికర పరిస్థితులు ఏర్పాడుతున్నాయి. అలాగే ఇక్కడి నుంచే టికెట్ ఆశించిన ఆకుల లలితది సైతం అదే పరిస్థితి. ప్రోటోకాల్ వివాదంతో పలు కార్యక్రమాలకు దూరంగా ఉండటం విశేషం.

**రూరల్‌లోనూ అదే...**

నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోనూ అదే పరిస్థితి నెలకొంది. ఎన్నికల వేళ రూరల్ ఎమ్మెల్యే మీనహా మిగిలిన కీలక నేతలు కనిపించడం లేదు. రాష్ట్ర స్థాయి లేదా జాతీయ నేతలు వచ్చినప్పుడు హడవిడి చేయడం, అ తర్వాత కనుమరుగు కావడం ఇప్పుడు కాంగ్రెస్‌లో పరిపాటిగా మారింది. ముఖ్యంగా మండవ వెంకటేశ్వరరావు ఖమ్మం నుంచి పోటీ చేస్తారని ప్రచారం ఉన్నప్పటికి పరిస్థితి రివర్స్ అయింది. రూరల్ టికెట్ ఆశించిన వారిలో మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి పూర్తిగా హైదరాబాద్ అడ్డాగా మార్చుకున్నారు. నగేష్‌రెడ్డి సైతం దాదాపు అదే పరిస్థితిలో పని చేయడం గమనర్హం. దీంతో రూరల్‌లో ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి అన్నితానై వ్యవహారించడం గమనించాల్సి విషయం. కానీ ఎన్నికల సమయంలో నేతలందరు ఒకతాటిపై ఉండి పని చేయకుండా ముఖం చాటేయడం పార్టీలో కీలక చర్చగా మారింది. అలాగే ఆర్మూర్ వినయ్‌రెడ్డి సైతం అలక పానుపు ఎక్కెందుకు సిద్దంగా ఉన్నట్లు తెలుస్తుంది. ఇక్కడి నుంచి ఎమ్మెల్సీ బోమ్మ మహేష్‌కుమార్ గౌడ్‌కు ఆర్మూర్ ఇంచార్జిగా ఇస్తారనే ప్రచారం ప్రధాన కారణం. అలాగే ఎమ్మెల్సీ కూడా అదే ప్రయత్నాలు చేసారు. ఇలా కాంగ్రెస్‌లో ఎవరికి వారే తమ తమ పనుల్లో బీజీ బీజీగా మారారు. అయితే పార్టీలో ఉంటారా.? అసలు పార్టీలో ఉంటారా లేదా అనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

**తగ్గిన ప్రియారిటీ...**

గత శాసనసభ ఎన్నికల్లో కీలక పాత్ర పోషించిన వారికి ఆశించిన పదవులు రాకపోగా ఇప్పుడు అలకపూనారు అనే చర్చ మొదలు అయింది.

# ఆర్మూర్‌లో గెలిస్తే ఎక్కడైనా గెలుస్తారు

**కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి ఓట్ల కోసమే ఇక్కడికొచ్చిండు**
**ఎంపి అర్వింద్‌ను పసుపు బోర్డు పేరుతో రైతులక**
**ఆర్మూర్ ప్రజలతో విడదీయరాని బంధం ఉంది**
**బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి బాజిరెడ్డి గోవర్దన్**



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 25:** : మర్యాదకు, మంచితనానికి మారు పేరు ఆర్మూర్ ప్రజలు అని, ఇక్కడ సక్సెస్ అయితే ఎక్కడైనా సక్సెస్ అవుతారని, ఈ నియోజకవర్గ ప్రజలతో 30ఏండ్ల అనుబంధం ఉందని బిఆర్ఎస్ పార్టీ ఎంపి అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. ఆర్మూర్ పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇక్కడి ప్రజలు ఏదో ఒక బందంను ఏర్పరుచుకొని ఆదరిస్తారని, 94లో స్వతంత్ర అభ్యర్థిగా పోటి చేసిన...ఏ పార్టీలో పొత్తు పెట్టుకోలేదు. స్వంత ఖర్చులతో వాహనాలు ఏర్పాటు చేసుకొని ఎన్నికల ప్రచారం నిర్వహించి నా గెలుపుకోసం కృషి చేసిన ఘనత ఆర్మూర్ ప్రజలది అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభంజనంలో కూడా చాల మంది అభిమానులు నన్ను గెలిపించుకోవాలని చేసిన ప్రయత్నంలో దాదాపు 34 ఓట్లు వచ్చాయని గుర్తు చేసుకున్నారు. అదే స్ఫూర్తితో బాన్సువాడలో పోటి చేసి విజయం సాధించానని, బాన్సువాడలో పోటి చేయడానికి టికెట్ ఇస్తే ఇక్కడి వారు ఎంత బాధపడ్డారో తెలుసన్నారు. ఇక్కడి నుండి అభిమానులు ప్రతి రోజు ఉదయం 100 కార్లలో వచ్చి సాయంత్రం 5గంటల వరకు బాన్సువాడలో ప్రచారం చేసి నా గెలుపుకు కృషి చేసారన్నారు. చాలా మంది బాజిరెడ్డి బాన్సువాడలో గెలువడని, ఇక అయిపోయిందని చెప్పారని కానీ నాకు ధైర్యం ఇచ్చింది ఆర్మూర్ ప్రజలని గర్వంగా చెప్పుకుంటున్నానని అన్నారు. బాన్సువాడ ఎమ్మెల్యేగా ఉండి ఆర్మూర్ మున్సిపల్ చైర్మన్‌ను గెలిపించుకున్నానని అన్నారు. ఆర్మూర్ ప్రజలకు నాకు 20ఏండ్ల గ్యాప్ వచ్చిందని బాన్సువాడ తర్వాత నిజామాబాద్ రూరల్‌కు వచ్చానని గుర్తు చేశారు. ముఖ్యమంత్రికి సన్నిహితునిగా ఉన్నానని, ఆర్మూర్ పక్క నియోజకవర్గమే నిజామాబాద్ రూరల్ అని ఎప్పుడు ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డితో కలిసి మాట్లాడేవాన్ని అన్నారు. కేసిఆర్ నాపై నమ్మకంతో నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా పోటి చేయడానికి అవకాశం కల్పించారని అన్నారు. పార్లమెంట్ స్థానానికి ముగ్గురు పోటి చేస్తున్నారని కాంగ్రెస్ నుండి జీవన్ రెడ్డి, బిజేపి నుండి అర్వింద్, బిఆర్ఎస్ పార్టీ నుండి నేను పోటి చేస్తున్నాని అన్నారు. జీవన్ రెడ్డికి నిజామాబాద్‌తో సత్సంబందాలు లేవని, కానీ బిజేపి, బిఆర్ఎస్ తరపున నేను ఉన్నానని మా గురించి జిల్లా వాసులకు బాగ తెలుసన్నారు. జీవన్ రెడ్డి ఎమ్మెల్సీగా గెలిచి నిజామాబాద్‌కు ఎప్పుడైనా వచ్చిండా. మన ప్రాంత ప్రాతినిధ్యం వహించే వ్యక్తి ఎప్పడు రాలే. ఎలక్షన్ సందర్బంగా వచ్చి ఇప్పుడు తిరుగుతున్నాడని అన్నారు. బిజేపి నుండి అర్వింద్ ఉన్నాడని పార్లమెంట్‌లో దాదాపు 500పైన ఎంపిలు దేశవ్యాప్తంగా ఉన్నారని ఎవరైనా దేశంలో ఎంపిలపై దాడులు చేశార అని ప్రశ్నించారు. ఆర్మూర్ పసుపు రైతులకు మోసం చేసినందుకు ఆర్మూర్ ప్రాంతంలోని గ్రామాల్లో రావద్దొని జనం కొట్టారు. అందుకే గ్రామాలకు రాకుండా సోషల్ మీడియాలో కనిపిస్తాడని అన్నారు. బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి గురించి మీకు తెలుసని అన్నారు. ఇచ్చిన మాట తప్పని వ్యక్తిగా గుర్తింపు ఉందన్నారు.



# మలేరియా రహిత సమాజమే మన లక్ష్యం



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 25:** ప్రపంచ మలేరియా దినోత్సవం పురస్కరించుకుని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖలోని జాతీయ కీటకం జనిత వ్యాధుల నియంత్రణ కేంద్రం ఆధ్వర్యంలో స్థానిక వినాయక నగర్ పట్టణ ఆరోగ్య కేంద్రం పరిధిలో జిల్లా స్థాయి మలేరియా అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎం సుదర్శన్ గారు హాజరై ఈ రాలిని జండా ఊపి ప్రారంభించారు. ఈ అవగాహన ర్యాలీలో మలేరియా నియంత్రణకు సంబంధించిన నినాదాలతో వీధుల గుండా కొనసాగి వచ్చి మరల తరువాత పట్టణ ఆరోగ్య కేంద్రంలో మలేరియా పై అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం సుదర్శనం గారు మాట్లాడుతూ ఈ సంవత్సరం డబ్ల్యూహెచ్ఓ ఇచ్చిన నినాదం లిమరింత సమానమైన ప్రపంచం కోసం మలేరియా పై పోరాటాన్ని వేగవంతం చేయడంలి అని అన్నారు. మూడు దోమల ద్వారా ఐదు రకాల వ్యాధులు వ్యాపిస్తున్నాయని అందులో మలేరియా, డెంగ్యూ ,చికెన్ గున్యా మెదడువాపు ,బోదకాలు అన్నారు. కానీ జిల్లాలో గత సంవత్సరం నుండి ఒక్క మలేరియా కేసు కూడా నమోదు కాలేదని దీనికి కారణం పరిసరాల పరిశుభ్రత పాటించడం, పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి లాంటి కార్యక్రమాలు నిర్వహించడం, ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే ను నిర్వహించడం, రక్తపూతల సేకరణ ఇలాంటి కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో ఆశాలు, ఏఎన్ఎంలు ,పర్యవేక్షక సిబ్బంది విస్తృతంగా నిర్వహించడం ద్వారానే సాధ్యమైంది అన్నారు. ముఖ్యంగా మలేరియా వ్యాధి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని దోమలు పుట్టకుండా, దోమలు కుట్టకుండా, చూసుకోవాలని వ్యక్తిగత0 గా కుటుంబ పరంగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దోమతెరలను వాడడం, ఇంటి చుట్టూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం, పరిసరాల్లో నీటి నిలువని లేకుండా చూసుకోవడం ,ఒకసారి వాడ పడేసిన ప్లాస్టిక్ సంచులు, కప్పులు, టైర్లు, పాత బకెట్లు, తొట్లు, కొబ్బరి బొండాలు, లాంటి వాటిలో నీటి నిలువ లేకుండా శుభ్రపరుచుకోవడం వాటిని తొలగించడం నీటి నిల్వల్లో ఆయిల్ బాల్స్ ,వినియోగించడం ఇలాంటివి చేయాలని, అదేవిధంగా సమాజ పరంగా తీసుకోవాల్సిన చర్యల్లో భాగంగా గ్రామాలు, పట్టణాల్లోమురుగునీటి నిలవాలని లేకుండా చూసుకోవడం, తొలగించడం ,వ్యాధులు ప్రబలినప్పుడు స్థానిక ఆశ, ఆరోగ్య సిబ్బందిని సంప్రదించడం లాంటివి చేయాలన్నారు. ప్రభుత్వపరంగా క్షేత్రస్థాయిలో సిబ్బంది ప్రతి ఇంటింటిని సందర్శించి జ్వర0తో బాధపడే వ్యాధిగ్రస్తుల్ని గుర్తించి వారికి వెంటనే చికిత్స అందించడం, మలేరియా రాకుండా జాగ్రత్తలు తెలియజేయడం, నిరంతరం అవగాహన కలిగించడం, రక్తపూతల సేకరణ, సమయానికి చికిత్స సౌకర్యాలు అందుబాటులో ఉంచడం లాంటివి జిల్లాలో విస్తృతంగా చేపట్టడం జరుగుతుందన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో కీటక జనిత వ్యాధుల నియంత్రణ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ సార్ గారు మాట్లాడుతూ మలేరియా సంబంధించినటువంటి వ్యాధి లక్షణాలు జిల్లాలో గత0లో మరియు ప్రస్తుతము ఎలాంటి మలేరియా నియంత్రణ చర్యలు చేపడుతున్నదనీ వివరించారు. అదేవిధంగా స్థానిక మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అజ్మతున్నేసా బేగం, జిల్లా ఆరోగ్య విద్య బోధకులు ఘన్పూర్ వెంకటేశ్వర్లు, హెచ్ ఇ ఓ వెంకట్ రవి, శ్రీనివాస్ నటరాజ్, సిహెచ్ఓ సక్రం, పర్యవేక్షకు రాలు శాంతకుమారి, డిపి ఏ0ఓ శ్రీనివాస్ , స్వామి, శ్రీనివాస్,వైద్య సిబ్బంది మరియు ఆశా కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ముస్లీం రిజర్వేషన్ లను తొలిగించి దళిత గిరిజనులకు పెంచుతాం

(మొదటిపేజీ తరువాయి..)

ఉహించలేమని అన్నారు. మోడిని ప్రపంచం నమ్మి విశ్వ గురువుగా బారత్ ను గుర్తించడంతో ప్రపంచం సెక్యూలర్ లుగా ప్రకటించుకున్నారని అన్నారు. ప్రపంచంలో ముస్లీం దేశాలలో దేవాలయాల నిర్మాణాలు జరుగుతుండటం అందుకు నిధర్శనం అన్నారు. కాంగ్రెస్ పార్టి అధికారంలోకి వచ్చిన తరువాత అమలు చేస్తామన్న హమీల సంగతి ఎమైంది రేవంత్ అంటు ప్రశ్నించారు. రుణమాఫీ విషయంలో డిసెంబర్ 25 ఏమైందని కొత్తగా సెప్టెంబర్ 17 సంగతేమిటని ప్రశ్నించారు. దేశంలో తెలంగాణ రాష్ట్రంలోని ఇంధన ధరలు మండిపోతున్నాయని రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడిచినా పెట్రోల్, డిజిల్ ధరలు ఎందుకు తగ్గించలేదో ప్రజలకు సమాదానం చెప్పాలన్నారు. దేశంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని, ఎవరెన్ని ఎత్తులు వేసినా ప్రజలు కమలం పార్టీక పట్టం కడుతారని అరవింద్ అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి, ఫ్లోర్ లీడర్ స్రవంతిరెడ్డి, పల్లె గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్




**మాక్లూర్,ప్రజాజ్యోతి,ఏప్రిల్ 25**
మండల కేంద్రంలో పీఏసీఎస్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని సూచించారు.మిల్లర్ల నుంచి ట్రాక్ షీట్ వచ్చిన వెంటనే ట్యాబ్ లో ఎంట్రీ చేయాలని అన్నారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా చేపట్టాలని పేర్కొన్నారు.క్షేత్రస్థాయిలో ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. నాణ్యత ప్రమాణాల ప్రకారం ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి విక్రయించే విధంగా అధికారులు చూడాలని చెప్పారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారమే క్షేత్రస్థాయిలో కొనుగోలు జరగాలని పేర్కొన్నారు.అనంతరం రికార్డులను పరిశీలించారు.అలాగే మాక్లూర్ గ్రామంలో రోడ్డు పక్కన ఆరబోసిన వరి ధాన్యాన్ని అదనపు కలెక్టర్ పరిశీలించడం జరిగింది.అదనపు కలెక్టర్ వెంబడి డిఎస్ఓ చంద్ర ప్రకాష్,సివిల్ సప్లై డిఎం జగదీష్,తదితరులు ఉన్నారు.